ప్రతి అక్షరం ప్రజాహితం
Title code: AP TEL16425.
# ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం శనివారం 11-5-2024 సంపుటి :1 సంచిక :253 పేజీలు : 4 వెల : 5-00


## ఉచితపథకాలపై సమగ్ర చర్చ

- ఇసి పరిధిలోనే ఎన్నికల విధానాలు ఉండాలి
- అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలి
- ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు పటిష్టంగా జరగాలి





## ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ఆంక్షలు

- నేటినుంచి 14 ఉదయం వరకు నిబంధనలు అమలు
- పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్




## రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ

- అయనను టచ్ చేసే వారు ఎవ్వరూ లేరు
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే




# విశ్వసనీయతకు మీ బిడ్డ నిదర్శనం

మిగతా 2లో



మంగళగిరి సభలో సిఎం జగన్ ఉద్వేగపూరిత ప్రసంగం

- మోసానికి చంద్రబాబు ఆదర్శం
- బాబు నమ్మితే పథకాలు మాయం
- నన్ను నమ్మితే మళ్లీ పథకాలకు మోక్షం
- మంచి చేశాను కనుకనే ఓటేయండి
- ఇది మీ భవిష్యత్‌కు సంబంధించిన ఎన్నికలు



మంగళగిరి,మే10 ఆంధ్రప్రగతి
సాధ్యంకాని హామీలతో టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టో ఇచ్చారు. కానీ, మేం 99 శాతం హామీలు అమలు చేసి మేనిఫెస్టోకు ఒక విశ్వసనీయత తీసుకొచ్చాం. ఇప్పుడు కూడా మేనిఫెస్టో ఆధారంగానే ఎన్నికల్లో ఓటేయమని అడుగుతున్నాం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.మంగళగిరిలో శుక్రవారం ఉదయం వైఎస్సార్‌సీపీ నిర్వహించిన ఎన్నికల ప్రచార భేరీలో ఆయన ప్రసంగించారు. 'మంగళగిరి సిద్ధమేనా? దేవుడి దయతో వాతావరణం కాస్త చల్లగా ఉంది. మీ చిక్కటి చిరునవ్వుల నడుమ, ఇందరి ప్రేమానురాగాలు, ఇందరి ఆప్యాయతలు, ఇందరి ఆప్యాయతల నడుమ మీ అందరికి కూడా.. నా ప్రతి అక్కకూ, నా ప్రతి చెల్లెమ్మకి, నా ప్రతి అవ్వకు, నా ప్రతి తాతకు, నా ప్రతి సోదరుడికి, నా ప్రతి స్నేహితునికీ .. మీ బిడ్డ మీ జగన్ రెండు చేతులు జోడించి,

# ఇసీ ఉత్తర్వులపై ఒకరోజు స్టే

## 13 తరవాతే పథకాలకు నిధుల విడుదల
## హైకోర్టు ఆదేశాల మేరకు అధికారుల ఏర్పాట్లు




అమరావతి,మే10ఆంధ్రప్రగతి
రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ), విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు లబ్దిదారులకు జమచేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అంటే 13న ఎన్నికలు పూర్తయిన తరవాతనే పంపిణీ చేపట్టాలని సూచించింది. మరోవైపు ఈ నెల 13న ఓటింగ్ ముగిసేవరకు ఈ పథకాలకు సంబంధించిన నిధులను జమచేయ వద్దంటూ ఈసీ ఈనెల 9న ఇచ్చిన ఉత్తర్వులను 10 వరకు తాత్కాలికంగా పక్కనపెట్టింది. నిధుల పంపిణీకి ఏవిధంగాను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయవద్దని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రవర్తన

- మిగతా 2లో పేజిలో

# మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం

## ● మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ ధీమా

- కలసి పనిచేస్తూ గెలుపు దిశగా వెళుతున్నాం
- పార్లమెంటరీ వ్యవస్థను ధ్వంసం చేసిన మోడీ
- ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తోంది
- ప్రధానిగా రాహుల్ ప్రమాణం చేస్తారు

హైదరాబాద్,మే10 ఆంధ్రప్రగతి
క్రికెట్ టీమ్ లాగా మేము పటిష్ఠంగా ఉన్నామని ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునే సత్తా మాకుంది. మేం 11 మందిమి మంచి టీమ్‌గా పని చేస్తున్నాం. మా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు.

వివరాలు 2లో



# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట




- లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీం బెయిల్
- జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు
- జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన
- ఇదే కేసులో కవితకు దక్కని బెయిల్ ఊరట
- కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు

# విశ్వసనీయతకు మీ బిడ్డ నిదర్శనం

హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జరగబోయే ఎన్నికలు.. కేవలం మూడు రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. జరగబోయే ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే జరుగుతున్న ఎన్నికలు కావు. ఈ జరగబోయే ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి అభివృద్ధిని, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు ఈ ఎన్నికలు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. మళ్లీ ఇంటింటి అభివృద్ధి. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే... పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోటమే. ఇదే.. ఇదే.. చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. ఇదే సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోలకు అర్థం. ప్రతీ ఒక్కరూ కూడా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. పొరపాటును చంద్రబాబుకి ఓటేయడం అంటే.. కొండచిలువ నోట్లో తల పెట్టడమే అని గుర్తు పెట్టుకోవాలి. అందరికీ ఈ విషయాలు చెబుతూ.. నా మాటలపై ఆలోచన చేయండని జగన్ పిలుపునిచ్చారు. గత 59 నెలల మీ బిడ్డ పాలనలో గతంలో ఎప్పుడూ లేని విధంగా.. ఏకంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయిలు వివిధ పథకాలకు మీ బిడ్డ 130 సార్లు బటన్ నొక్కితే నేరుగా నా అక్కచెల్లమ్మల ఖాతాల్లోకి, వాళ్ల చేతుల్లోకి జమ అవుతున్నాయి. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. మీ బిడ్డ బటన్‌నొక్కడం..నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లడం. మీ బిడ్డ రాక మునుపు, మీ బిడ్డ పాలనకు మునుపు ఈ విధంగా బటన్‌లు నొక్కడం, నేరుగా ఖాతాల్లోకి వెళ్లడం గతంలో ఎప్పుడైనా జరిగిందా? ఆలోచన చేయండి. ఏకంగా.. గతంలో ఎప్పుడూ చూడని విధంగా 2లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మీ బిడ్డ పాలనలోనే వచ్చాయి. దశాబ్దాలుగా ఉన్న ఉద్యోగాలు 4 లక్షలు. కేవలం 59 నెలల పాలనలోనే రెండు లక్షల ఉద్యోగాలిచ్చాం. గత చరిత్రలో ఇది ఎప్పుడూ జరగలేదని సగర్వంగా చెబుతున్నా. ఇందులో లక్షా 35 వేల మంది మన కళ్లముందు సచివాలయాల్లో కనిపిస్తున్నారు. ఇంతకుముందు అంతా ఎన్నికల మేనిఫెస్టో అంటే ఎన్నికలప్పుడు వస్తారు. రంగురంగుల కాగితాలతో, రంగురంగుల ఆశలకు అబద్దాలకు రెక్కలు కట్టి చెప్పేవారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే పరిస్థితి. కనీసం వెతికినా దొరికేది కాదు. ఆ సంప్రదాయాన్ని మార్చి, గతంలో ఎప్పుడూ చూడని విధంగా దేశంలోనూ ఎక్కడా చూడని విధంగా.. ఏకంగా 99? హామీలు నెరవేర్చి, ఆ మేనిఫెస్టోను నేరుగా నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాలకే పంపించి, మీ బిడ్డ పాలనలో ఇవన్నీ జరిగాయా? లేదా? మీరే టిక్కు పెట్టండి, మీ జగన్ ఇవన్నీ చేశాడు.. మీరే మీ బిడ్డకు ఆశీస్సులు ఇవ్వండి అంటూ మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకొచ్చింది మీ బిడ్డ పాలనలోనే. ఆలోచేన చేయండి.. ఇది మీ బిడ్డ పాలనలో కాదా?.ఇప్పుడు నేను గడగడా కొన్ని పథకాల పేర్లు మచ్చుకు చెబుతాను.. ఈ పథకాలన్నీ గతంలో ఎప్పుడైనా ఉన్నాయా? ఈ పథకాలన్నీ మీకు అందాయా అని మీరే ఆలోచించండి. గవర్నమెంట్ బడి పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, ఇంగ్లీష్ మీడియం నుంచి ఐబీ దాకా ప్రయాణం, టోఫెల్ క్లాసులు, బైలింగువల్ టెక్ట్స్ బుక్‌లు మన పిల్లల చేతుల్లోనే కనిపిస్తున్నాయి. బడులు తెరిచేసరికే విద్యాకానుక, బడుల్లో గోరుముద్ద, పిల్లల చదువులకు ఆ తల్లులను ప్రోత్సహిస్తూ చరిత్రలో ఎప్పుడూ జరగని రీతిలో ఓ అమ్మ ఒడి.. గతంలో ఉన్నాయా? గతంలో జరిగిందా?. పూర్తి ఫీజులతో...ఏ అక్కా...ఏ చె÷-లలెమ్మా తన పిల్లల చదువుల కోసం అప్పులపాలు అవ్వకూడదని, పెద్ద చదువుల కోసం పూర్తి ఫీజులతో ఒక జగనన్న విద్యాదీవెన, ఓ జగనన్న వసతి దీవెన.. ఇంజినీరింగ్, మెడిసిన్ చదువుతున్న వాళ్లు 93 శాతం ఫీజు రియంబర్స్‌మెంట్ పొందుతున్నది ఈ 59 నెలల



కాలంలోనే. ఇంటర్నేషనల్ యూనివర్సిటీలతో ఆన్‌లైన్ సర్టి÷డ్ కోర్సులను డిగ్రీ స్థాయిలో.. ఇలా చదువుల్లో మీ బిడ్డ తెచ్చిన విప్లవాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా? ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయండి. 15 ఏళ్ల తర్వాత.. ఐబీ సర్టిఫికెట్ పదో తరగతి పాసైతాడు. మరో మూడేళ్లకు డిగ్రీ చేసి.. అంతర్జాతీయ యూనివర్సిటీల నుంచి కోర్సులతో పట్టా పుచ్చుకుంటాడు. అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతూ.. ఉద్యోగాలకు అప్లికేషన్ పెట్టుకుంటే ఎలా ఉంటుంది. పేదల భవిష్యత్తు మారాలి.. అందుకు మీ బిడ్డ అడుగులు వేయడం ఎంత అవసరమో ఆలోచన చేయండి.

## ఉచితపథకాలపై సమగ్ర చర్చ జరగాలి

న్యూఢిల్లీ,మే10 రాజకీయ పార్టీల ఉచిత హామీలపై గతంలోనే సుప్రీంలో చర్చ జరిగింది. ఇది ఇసి పరిధిలోనే ఉండాలి. ఉచిత హామీలను ఇవ్వకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పరిధిలో ఉండాలి. ఒకవేళ ఉచిత పథకాలు ప్రకటిస్తే దానికి ఆర్థికంగా అమలుకు ఉండే అవకాశాలను ప్రతిపాదించాలి. అయితే ఇప్పుడు ఉచిత పథకాలే ప్రధాన ఆకర్శణగా మారాయి. ఒకరిని మించి ఒకరు పోటీపడి ఉచిత హామీలు ఇస్తున్నారు. కాంగ్రెస్ మహిళల ఖాతాల్లో లక్ష వేస్తామని అంటోంది. ఎపిలో జగన్ బటన్లు నొక్కాను కాబట్టి నాకే ఓటేయాలని అంటున్నారు. అంతకుమించి అన్నట్లు చంద్రబాబు పథకాలు ప్రకటించారు. ఇవన్నీ ఆర్థికంగా సాధ్యమా లేదా అన్నది ఆలోచించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఇలాంటి హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చింది. కెసిఆర్ కూడా ఉచిత పథకాలతో ఖజానా గుల్ల చేశారు. ఎపిలో జగన్ అప్పులకుప్ప చేశారు. మొత్తంగా ఉచితపథకాలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా కంట్రోల్ చేసేదెవర్న ప్రశ్న వేధిస్తోంది. ఇటీవల రాజకీయ పార్టీలు ఈ దురదృష్టకరమైన ధోరణిని ప్రముఖంగా ప్రస్తావిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలు ఇస్తామంటూ చేసే హామీలు, వాగ్దానాలనేవి తమ పరిధిలోకి రావంటూ ఇ.సి సుప్రీం కోర్టులో గతంలో తన వైఖరి స్పష్టం చేసింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి చేసే ఏ ప్రయత్నమైనా కూడా తమ అధికారాలను ఉల్లంఘించి వ్యవహరించడమే అవుతుందని పేర్కొంది.

## ఇసీ ఉత్తర్వులపై ఒకరోజు స్టే

నియమావళిని అతిక్రమించేలా వేడుకలు నిర్వహించవద్దని.. నేతల జోక్యం లేకుండా చూడాలని తేల్చిచెప్పింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ గురువారం రాత్రి ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ప్రధాన వ్యాజ్యాలపై కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించారు. ఈ నెల 13న పోలింగ్ తేదీ ముగిసే వరకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల సొమ్ము రూ.14,165 కోట్లను లబ్దిదారుల ఖాతాల్లో జమచేయకుండా నిలువరిస్తూ 9న ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని, అంతకు ముందు ఈసీ జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో పలువురు వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై గురువారం హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది.ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపించారు. పోలింగ్ ఈ నెల 13తో ముగుస్తుందని, ఆ తర్వాత రోజు రైతులకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను జమచేస్తే అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల ప్రక్రియ (జూన్ 6) ముగిసే వరకు నిధులను జమచేయవద్దని గతంలో నిర్ణయం తీసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సమర్పించిన వివరాలను పరిశీలించాక పోలింగ్ ముగిసిన మరుసటి రోజు జమచేయవచ్చని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతీయకుండా, లబ్దిదారులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సొమ్మును జమచేసే విషయంలో రెండుమూడు రోజులు వేచిచూస్తే వచ్చే నష్టమేమీ లేదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు జూన్ 6 వరకు ఉన్నప్పటికీ.. ఓటింగ్ అయిన మరుసటి రోజే సొమ్ము జమకు అనుమతి ఇచ్చామన్నారు. వివిధ పథకాల కింద లబ్దిదారులకు రూ. 14,165 కోట్ల పంపిణీకి రాష్ట్రప్రభుత్వం అనుమతి కోరిందన్నారు.

ఎన్నికలకు ముందు అంత పెద్దమొత్తంలో సొమ్మును జమచేస్తే ఎన్నికల ప్రక్రియపై ప్రభావం పడుతుందన్నారు. పథకాల సొమ్ము విడుదలకు కొందిమంది మాత్రమే హైకోర్టులో వ్యాజ్యాలు వేశారన్నారు. 13వ తేదీ లోపే నిధులను తమ ఖాతాల్లో జమచేయాలని కోరే హక్కు పిటిషనర్లకు లేదని వాదించారు.

మరోవైపు ఈసీ నిర్ణయాన్ని సవాలు చేస్తూ రాష్ట్రప్రభుత్వం వ్యాజ్యం దాఖలు చేయలేదని, లబ్దిదారులు కొందరు మాత్రమే వ్యాజ్యాలు వేశారని గుర్తుచేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కొత్త పథకాలతోపాటు అమల్లో ఉన్న పథకాలకూ వర్తిస్తుందని వివరించారు.

## రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ

హైదరాబాద్,మే10 తెలంగాణలో రేవంత్ సర్కార్ ఐదేళ్లు ఉంటుందని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. రేవంత్ సర్కార్‌ను ఎవరూ టచ్ చేయలేరని అన్నారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రేవంత్ సర్కార్ ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదని చెప్పారు. దేశంలో తాము ఓట్లకోసం రాజకీయం చెయ్యబోమన్నారు. అంబానీ,ఆదానీలతో మోదీ దోస్తానా అందరికీ తెలుసు.. వాళ్ల ఫ్లైట్లలో ఎవరెవరు తిరిగారో ప్రజలకు తెలుసని అన్నారు. పబ్లిక్ సెక్టార్ లోని ఆస్తులను ఆదానీ, అంబానీలకు మోదీ కట్టబెట్టారని ఆరోపించారు. దేశంలోని సగం జనాభా ఆస్తులు వాళ్ల దగ్గరే ఉన్నాయని తెలిపారు. అంబానీ,అదానీ రాహుల్ కు డబ్బులు ఇస్తుంటే ఈడీ, సీబీఐ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. టెంపోల్లో డబ్బులు వస్తుంటే మీరేం ఏం చేస్తున్నారు.. దమ్ముంటే టెంపోలో డబ్బుపై విచారణకు ఆదేశించాలని ఖర్గే సవాల్ విసిరారు. తెలంగాణలో రైతు బంధు నిధులు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. మరో గ్యారంటీకి ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉందన్నారు. త్వరలోనే మరో గ్యారంటీ అమలు చేస్తామ న్నారు. బీజేపీ హయాంలో రాష్ట్రానికి ఏం వచ్చాయి.

కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ కు మోదీ ఒక్క పెద్ద ఇన్వెస్ట్ మెంట్ ను కూడా తీసుకురా లేకపోయారని ధ్వజమెత్తారు. పాకిస్తాన్ కంటే వంద రెట్లు భారత్ బలమైనదన్నారు మల్లికార్జున ఖర్గే. నేతల వ్యక్తిగత అభిప్రాయాలతో పార్టీలకు సంబంధం లేదన్నారు. హస్తం శాశ్వతం..కమలం వాడిపోతుందని ఎద్దేవా చేశారు.

## ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసుల ఆంక్షలు

హైదరాబాద్,మే10 తెలంగాణలో ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ఆంక్షలు విధించారు. రోడ్లపై జనం ఎక్కువ మంది గుమిగూడటంపై ఆంక్షలు విధిస్తూ మూడు కమిషనరేట్లకు సంబంధించిన పోలీస్ కమిషనర్‌లు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 11న సాయంత్రం 6 గంటల నుంచి 14న ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు స్పష్టంచేశారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ప్రకటించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఐదుగురు అంతకుమించి గుమిగూడవద్దని పోలీసులు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లో ఉంటుందని తెలియజేశారు. ఏ లైసెన్సు కింద అనుమతి ఉన్నప్పటికీ మద్యం విక్రయాలపై ఆంక్షలు ఉంటాయని స్పష్టంచేశారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లు రెండు క్యూలైన్లలో నిలబడాలని.. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్‌లు ఉంటాయని పోలీసులు తెలిపారు. రెండు కంటే ఎక్కువ లైన్లలో ఉండటాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని చెప్పారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని పోలీస్ కమిషనర్‌లు హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదన్నారు. వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం నిషేధమని తెలిపారు.

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట

న్యూఢిల్లీ,మే10 లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజీ్రవాల్ కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజీ్రవాల్‌కు ఊరట లభించిందని చెప్పాలి. అయితే కవితకు మాత్రం బెయిల్ దక్కలేదు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కూడా కేజ్రీవాల్‌కు అనుమతిస్తూ సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో రౌస్ అవెన్యూ కోర్టు కేజీ్రవాల్ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయగా కేజీ్రవాల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది.

## మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం

**రేవంత్ సీఎంగా, భట్టి డిప్యూటీ సీఎంగా, మేం మంత్రులుగా కలిసి పనిచేస్తున్నాం. మేమంతా క్రికెట్ టీంలా పనిచేస్తున్నాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. శుక్రవారం మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ..** పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి పార్లమెంట్‌లో ఎక్కువ మంది ఎంపీలను సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని.. బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరన్నారు.

దేశాన్ని బనానా రిపబ్లిక్‌గా మార్చారన్నారు. మరొకసారి మోదీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా, నార్త్ కొరియా లాగా దేశం తయారవుతుందని వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోడీ హయాంలో పార్లమెంటులో ఒక్కటైనా చర్చ జరిగిందా అని ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. పార్లమెంట్ వ్యవస్థను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని ఆరోపించారు.

## మాచర్లలో భయాందోళనలు సృష్టించిన వైసీపీ



పల్నాడు జిల్లా: మాచర్లలో వైసీపీ పాలనలో ఐదేళ్లు అప్రజాస్వామిక పరిస్థితులతో ప్రజలు భయాం దోళ నలు చెందారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఈ ఎన్నికల్లో సీఎం జగన్ రెడ్డిపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చెప్పారు. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈరోజు మాచర్ల ప్రజాగళం సభకు రాలేకపోయానని తెలిపారు. ఈమేరకు మాచర్ల సభను ఉద్దేశించి చంద్ర బాబు వీడియో సందేశం విడుదల చేశారు.నియోజకవర్గంలో వైసీపీని చరమగీతం పాడాలనే కసి ప్రజల్లో ఉందని తెలిపారు. పల్నాడు ప్రజల త్యాగాలు తన మనస్సులో ఎప్పుడు మెదలుతూ ఉంటాయని చెప్పుకొచ్చారు. టీడీపీ కార్యకర్తలు చంద్రయ్య, జల్లయ్య వంటి వారి త్యాగాలు మర్చిపోనని అన్నారు.

## 28 వేల మొబైల్స్ బ్లాక్ చేయండి..

టెల్కోలకు డాట్ ఆదేశం




**దిల్లీ: సైబర్ నేరాలతో సంబంధం ఉన్న 28,200 మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయాలని టెలికాం కంపెనీలను డాట్ ఆదేశాలు జారీ చేసింది. అలాగే, 20 లక్షల మొబైల్ కనెక్షన్లను రీవెరిఫై చేయాలని సూచించింది.సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర హోంశాఖ, డాట్, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన అనాలిసిస్‌లో వీటిని గుర్తించినట్లు డాట్ ఓ ప్రకటనలో తెలిపింది.“హోంశాఖ, పోలీసులతో కలిసి చేపట్టిన అనాలసిస్‌లో 28,200 మొబైల్ హ్యాండ్ సెట్లను సైబర్ నేరగాళ్లు వినియోగించినట్లు తేలింది. అంతేకాదు ఈ ఫోన్లను వినియోగించి సుమారు 20 లక్షల మొబైల్ కనెక్షన్లను కూడా దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఈ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేయడంతో పాటు 20 లక్షల మొబైల్ కనెక్షన్లను రీ వెరిఫై చేయాలి” అని టెలికాం కంపెనీలకు డాట్ ఆదేశాలు జారీ చేసింది.టెలికాం మోసాలకు సంబంధించి రెండు నెలల క్రితం ఛక్షు పోర్టల్‌ను డాట్ ప్రారంభించింది.**

**ఈ పోర్టల్ ప్రారంభించాక ఫిషింగ్ ఎస్సెమ్మెస్ లు పంపిస్తున్న 52 సంస్థలను బ్లాక్ చేసింది. 348 మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసింది. 10,834 అనుమానాస్పద మొబైల్ నంబర్లను రీవెరిఫై చేయాలని ఆదేశించింది. ఇదికాకుండా మొబైల్ డివైజ్‌లకు సంబంధించి 1.58 లక్షల ఐఎంఈఐ నంబర్లను డాట్ బ్లాక్ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు 1.66 కోట్ల మొబైల్ కనెక్షన్లను రద్దు చేసింది.**

# ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్

**-ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్.**

**-ప్రొద్దుటూరులో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో ప్రతులు దహనం.**



ఆంధ్ర ప్రగతి ప్రొద్దుటూరు మే 10:
జగన్ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం అత్యంత ప్రమాదకరమని,ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అని ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం పొద్దుటూరు మండలం రేగల పల్లె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమలు జీవో కాపీలను ప్రొద్దుటూరు టిడిపి పరిశీలకుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరదరాజులు రెడ్డి, ఏ వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూదేశంలో ఇప్పటి వరకూ బిజేపీ రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ లాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలు చేయలేదని అన్నారు. ఈ చట్టం చేయడానికి జగన్ రెడ్డి ఎందుకు తొందర పడ్డాడు? ప్రజల భూములు కబ్జా చేసేందేకే జగన్ రెడ్డి ప్రభుత్వం లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చిందని ధ్వజమెత్తారు.
రాష్ట్రంలో లాండ్ టైట్లింగ్ చట్టం 2023 అక్టోబరు 31 నుంచే అమలులోకి వచ్చినట్టు వైకాపా ప్రభుత్వం జీవో నెం: 512 ను తెచ్చిందని,ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్ పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న ఉత్తుర్వులిచ్చారని అన్నారు.ఈ భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు.ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటా నాటకాలాడుతున్నారని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలి? అని డిమాండ్ చేశారు.
లాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ.8 లక్షల కోట్లు స్వాహా చేశారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా ఉన్నాయని, కోర్టుల రక్షణను తొలగించడానికే రెవిన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాల్ని కట్టబెడుతూ లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చారని అన్నారు.జగన్ రెడ్డి బినామి కంపెనీ ఇండో సోల్ కంపెనీకి ఒక్క రామాయపట్నం పరిసరాల్లోనే 8,500 ఎకరాల రైతుల భూముల్ని కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని . ఇలా రాష్ట్ర వ్యాప్తంగా జగన్ భూ మాఫియా లక్షలాది ఎకరాలు కబ్జా చేయడానికే తొందర తొందరగా ఈ చట్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డికి ఓటు వేయడమంటే మన భూ హక్కుల్ని, మన ఆస్తి హక్కులపై అధికారాల్ని పూర్తిగా వైకాపా నాయకులకు కట్టబెట్టినట్లే అవుతుందని అన్నారు ఈ చట్టంలోని సెక్షన్-5లో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టిఆర్వో) నియామకం గురించి ఉందని . "ఏ వ్యక్తినైనా, వ్యక్తులనైనా టీ ఆర్వోగా నియమించవచ్చని అందులో ఉందని . టిఆర్వోలుగా జగన్ ముఠా వాళ్లకి నచ్చిన వాళ్ళను నియమిస్తారని ల్యాండ్ టైటిల్ రిజిస్టర్లో అసలు యజమానుల పేర్లకు బదులు వైకాపా వారు చెప్పిన పేర్లు రాయించుకొని భూ కబ్బాలకు పాల్పడుతారని,. ఏదైనా ఆస్తి తమదేనంటూ ఎవరైనా తప్పుడు క్లెయిమ్ దాఖలు చేస్తే ఆ ఆస్తి వివాదంలో వున్నట్టు "డిస్ప్యూట్ రిజిస్టర్" లో టిఆర్వో నమోదు చేస్తారని . దీనిపై నిజమైన యజమాని సివిల్ కోర్టులకు వెళ్ళేందుకు అవకాశం లేకుండా ఈ చట్టం నిరోదిస్తుందని . ఇలా అనేక ప్రమాదకర సెక్షన్లు ఈ చట్టంలో చేర్చారు. దీని ద్వారా లక్షలాది ఎకరాలు కబ్బా చేయడానికి లేదా కారు చౌకగా కొట్టెయ్యడానికీ ఆగమేగాల మీద ఈ భూభక్ష చట్టం చేశారని అన్నారు.
మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైకాపా ప్రభుత్వాన్ని, జగన్ ను ఓడించాలని పిలుపునిచ్చారు.మన భూములకు రక్షణ ఉండాలంటే తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి, చంద్రన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు..
వైకాపాను ఓడిద్దాం.. జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపిద్దాం - టీడీపీను గెలిపించి మన భూ హక్కులు కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. పొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి భూ కబ్జాలు, ఇసుక దందాలు, పేకాట దందాలు, చేయడంలో ఆరితేరాడని ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని వరదరాజులు రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గిద్దలూరు పరిశీలకుడు ఈ వి సుధాకర్ రెడ్డి లీగల్ అడ్వైసర్ మార్తల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి వై ఎస్ జగన్

**-శబరి, ఫరూక్ ల విజయం తథ్యం.-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 10:
వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన పిచ్చితుగ్లక్ ను తలపిస్తోందని, కేసి కెనాల్ క్రింద రైతులు పంట సాగుచేసుకుంటే సాగునీరు ఇవ్వలేమని నంద్యాల జిల్లా కలెక్టర్ ద్వారా నోటీసులు ఇచ్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని , రాయలసీమకు సాగు, తాగు నీరు అందించలేని ద్రోహి జగన్ అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో నంద్యాల టీడీపీఎంపీ అభ్యర్థిడా. బైరెడ్డి శబరిని, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం జరిగింది.ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో రాయలసీమ వెనుకబడిందని, శాశ్వత కరువు నివారణకు, వలసలు ఆపేందుకు, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు జగన్ ఒక్క రూపాయ నిధులు కేటాయించలేదని, 365 జీవో తెచ్చి నిర్మాణంలో ఉన్న రాయలసీమ ప్రాజెక్టుల గొంతు కోశాడని బైరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.విభజన చట్టంలో రాయలసీమకు కేంద్రం ఇచ్చిన హామీలు జగన్ ఒక్కసారైనా ఢిల్లీలో అడిగారా అని బైరెడ్డి ప్రశ్నించారు. మంజూరైన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం ఎందుకు జగన్ ప్రభుత్వం చేపట్టలేదని, కేసి కెనాల్ ఆయకట్టుకు ఆయువుపట్టు గుండ్రేవుల ప్రాజెక్టు అన్నారు. ఎండకాలంలో కుందూనది పరివాహక ప్రాంతంలో పశువులు నీరు తాగేందుకు ఉపయోగపడే అలగనూరు రిజర్వాయర్ కుంగి ఇదేళ్లయిన జగన్ ప్రభుత్వం కనీసం మరమ్మత్తులు కూడా చేయలేదని, కరువుతో అల్లాడుతున్న రాయలసీమకు ఎగువ భాగమైన తుంగభద్ర నదికి ఎగువన కర్ణాటక ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్టు అక్రమంగా నిర్మాణం చేస్తున్నా జగన్ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదని, సంగమేశ్వరం వద్ద కృష్ణానదిపై రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ కేంద్రం ఐ కానిక్ ( తీగల వంతెన ) బ్రిడ్జి మంజూరు చేసిందని, ఈ తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలని ఢిల్లీ వరకు మన రైతులు పోరాడితే జగన్ కేంద్రం దృష్టికి తీసుకొని పోలేదని బైరెడ్డి నిలాదీసారు.కేసి కెనాల్ క్రింద కర్నూలు, కడప జిల్లాల పరిధిలో సుమారు 2.50 లక్షల ఎకరాలకు రెండు, మూడు పంటలకు సాగునీరు అందేదన్నారు.
ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని, మన ప్రాంత సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు.నంద్యాల టీడీపీ ఎంపి అభ్యర్థి డా. బైరెడ్డి శబరి, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని బైరెడ్డి కోరారు.
నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాయలసీమ పక్షపాతి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అని, రాయలసీమకు నీళ్లు, నిధులు, నియామకాలకోసం పాదయాత్రలు, బస్సు యాత్ర, ట్రాక్టర్, ఎద్దుల బండ్లతో ఎన్నో వినూత్న పోరాటాలు బైరెడ్డి చేశారని, ఆయన కూతురు మన నంద్యాల టీడీపీ ఎంపి అభ్యర్థి డా. బైరెడ్డి శబరి పోటీ చేస్తున్నారని, ఆమెను, నన్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం టీడీపీ నాయకులు బాలీశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి ఫరూక్ కు షాక్ ఇచ్చిన గుడిపాటి గడ్డ బలిజ సంఘాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 10:నంద్యాల 9వ వార్డులో ఫరూక్ కు షాక్ ఇచ్చిన బలిజ సంఘానికి చెందిన తెలుగుదేశం ముఖ్య నాయకులు. గుడిపాటి గడ్డకు చెందిన తెలుగు దేశం నాయకులు కందాలప్రసాద్, మిడిత రమణ, గొర్రె సుబ్రమణ్యం, పాము శెట్టి మధు, గుడిపాటి సాయి చైతన్య, మిడత పుల్లయ్య, యశ్వంత్ కుమార్ ,మిడత శ్రీనివాసులు ,బాలాజీ సింగ్, మస్తాన్, నాయుడు వైసీపీలో చేరిక.
40 సంవత్సరాల పాటు తెలుగుదేశం లో సేవలందించామని ఎటువంటి గుర్తింపు లేకపోవడం పార్టీలో ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా ఉన్నారని కార్యకర్తల్లో అయోమయం లో ఎవరు పట్టించుకోకపోవడంతో నేడు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరుతున్నామన్నారు.
చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు మరోసారి ప్రజలను మభ్యపెట్టి మోసం చేసే విధంగా ఉన్నాయి.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రతి ఒక్కటి నెరవేర్చాడు కానీ ఎవరిని మభ్యపెట్టలేదు.

# జగన్ పాలనలో మహిళలకు భద్రత కరువు.

**-వైసీపీ నేతల దోపిడీకి రాష్ట్ర ప్రజలు బలవుతున్నారు.**

**-ల్యాండ్ టైటిలింగ్ చట్టం భూములను దోచుకునేందుకే.**

**-ప్రజాగళం సభలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే 10:
2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రమంతా ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని పునాదులతో సహా పెకిలించాలని మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ప్రజలకు పిలుపునిచ్చారు.
ఎన్నికల ప్రచారంలో భాగంగా పుసులూరు టిడిపి నాయకులు పాలూరు గోపాల్ రెడ్డి , పుసులూరు పుల్లయ్య , రామకృష్ణారెడ్డి , దండే నారాయణ , పాలూరు ప్రసాద్ రెడ్డి , భవనాసి సతీష్ , భవనాసి శివరామయ్య , భవనాసి వెంకటేశ్వర్లు , తెలుగు నరసింహులు , చిన్న సంజీవ రాయుడు బ్రాహ్మణ పల్లె టిడిపి నాయకులు సురేంద్ర కుమార్ రెడ్డి , మహేంద్ర కుమార్ రెడ్డి , నరేంద్ర కుమార్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , రఘునాథరెడ్డి , ఓబులం పోలూరు టిడిపి నాయకులు ఏదుల జయచంద్ర రెడ్డి , పైరెడ్డి జోగిరెడ్డి , అలగనూరు భూపాల్ రెడ్డి , పి ఆనంద్ రెడ్డి , బొమ్మన శివారెడ్డి , బత్తుల రామిరెడ్డి , హుస్సేన్ భాష , ఆయుబ్ భాష , షేక్ రఫీ మునగాల నంద్యాల మండల కన్వీనర్ మరియు మునగాల టిడిపి నాయకులు తూము విశ్వనాథరెడ్డి , మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు , మాజీ సర్పంచ్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారు , టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి భూమా బ్రహ్మానందరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ...వైసీపీ పాలనలో రాష్ట్రమంతా అంధకారమైందని రాష్ట్రంలోని అన్ని వర్గాలు బాధితులుగా మారారని. వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై వైసీపీ నేతలు దాడులు, హత్యలతో బెదిరింపులకు పాల్పడ్డారని గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ముఖ్యంగా టీడీపీ కార్యకర్తలపై వైసీపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని అనేక కష్టాలను ఎదుర్కొన్న రాష్ట్ర ప్రజలకు దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఎన్నికల రూపంలో అవకాశం వచ్చిందని ప్రతి ఒక్కరు ఓటును ఆయుధంగా మలచుకుని రాక్షస ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించాలని జగన్ పాలనలో మహిళలకు భద్రత లేదని వైసీపీ పాలనలో గత ఐదేళ్లుగా రాష్ట్రం దోపిడీకి గురైందని ఇసుక, మద్యం, మైనింగ్, భూకబ్జాలతో వైసీపీ నేతలు రాష్ట్రాన్ని దోచుకున్నారని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేశారని వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకున్నారని అయినా ఈ ప్రభుత్వం తమకేం పట్టనట్టు వ్యవహరిస్తోంది. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం నుండి కంపెనీలు ప్రక్కనున్న రాష్ట్రాలకు




వెళ్లిపోయాయి. ఏపీకి కొత్తగా పెట్టుబడులు ఏమీ రాలేదు. యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించ డంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీకి పెట్టుబడులు పెద్దఎత్తున వస్తే, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అవన్నీ పారిపోయాయి. వైసీపీ నేతలకు దోచుకోవడం తప్ప, అభివృద్ధి అంటే అర్థం తెలియదు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసేలా, సంక్షేమాన్ని అందించేలా సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారని
వాటినన్నింటినీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అమలు చేస్తారని వైసీపీ ఇచ్చిన పథకాలకంటే మెరుగైన పథకాలను చంద్రబాబు ప్రకటించారని వైసీపీ మ్యానిఫెస్టో కూటమి ప్రభుత్వ మ్యానిఫెస్టో ముందు తల దించక తప్పదన్నారు. అందరూ గమనించి ఈనెల 13న జరిగే ఎన్నికలలో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను (ఎన్ఎండి ఫరూక్) ని, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజల్ని కోరారు.

# ఓటు అనే ఆయుధంతో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించండి.

**-తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి.**

**-నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి గోస్పాడు రూరల్ మే 10:
నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం దీబగుంట్ల టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి , శంకర్ రెడ్డి , మహేశ్వర్ రెడ్డి కానాల పల్లె టిడిపి నాయకులు గోవిందరెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , హుసేని ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరుక్ , మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాపరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి , ఏవిఆర్ ప్రసాద్ , టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఖలీల్ (బబ్లు) , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొట్టాల శివ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
మీ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎవరి జీవితాల్లో మార్పు రాలేదని అందరూ తీవ్రంగా దెబ్బతిన్నారని, ఊరు వాడ ఏకమై మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి వైసిపిని బంగాళాఖాతంలో కలపాలన్నారు. జగన్మోహన్ రెడ్డి రాతియుగం పోయి తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీల స్వర్ణయుగం పరిపాలన రావాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ నమ్మి ఒకసారి ఓటు వేసిన పాపానికి రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లింద న్నారు. ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఆలోచించాలని మనం వేసే ఒక్క ఓటు ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. అప్పులు చేసి సంక్షేమం చేసే నాయకుడు కాదు సంపద సృష్టించి మన కాళ్ళ మీద మనం నిలబడి సంపాదించుకునే విధంగా బంగారు బాట వేసే చంద్రన్న ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. కాబట్టి మే 13న జరిగా ఎన్నికలలో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారికి ఓట్లు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# నంద్యాలను సర్వ నాశనం చేసింది శిల్పా కుటుంబమే

**-అభివృద్ధి అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటేనే అభివృద్ధి.**

**-యాళ్లూరు ప్రజా గళం సభలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 10:
నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో గంగుల వెంకటరెడ్డి , గంగుల శంకర్ రెడ్డి , బాలిశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక , మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముస్లింల ద్రోహి జగన్ అని ముస్లింల కోసం కొత్తగా ఒక్క పథకం కూడా పెట్టకుండా ముస్లింల కోసం పెట్టిన రంజాన్ తోఫా తో సహా 10 పథకాలను రద్దు చేశారని అలాగే ఇమామ్ మూజనులకు 15000 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేశాడని ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తానని వాగ్దానం ఇచ్చి దాని ఊసే ఎత్తడం లేదన్నారు అలాగే దుల్హన్ పథకం కింద లక్ష రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వలేదని ఇలా ఎన్నో పథకాలను ముస్లింలకు అందకుండా చేసిన వ్యక్తి జగన్ అన్నారు. కాబట్టి ఈసారి వైఎస్ఆర్సిపిని నమ్మవద్దని జగన్కు ఓటు కాబట్టి ఈసారి వైఎస్ఆర్సిపిని నమ్మి మోసపోవద్దన్నారు. నంద్యాల లో గత 20 సంవత్సరాలుగా ఉన్న శిల్పా కుటుంబం ఒక్క అడుగైనా దానం చేసిందా అని ప్రశ్నించారు. రెండుసార్లు శిల్పా మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా అదే టైంలో మంత్రిగా , మూడు సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ,

ఒకసారి శిల్పా రవి ఎమ్మెల్యేగా గెలిచి నంద్యాల ప్రజలకు ఏం చేశారో ప్రజలకు వివరించాలన్నారు నేను మంత్రిగా ఉన్న సమయంలో శిల్పా కుటుంబం అసలు రాజకీయాల్లోకి రాలేదని అలాంటివారు నన్ను ఎలా ప్రశ్నిస్తారన్నారు.
ఒక్కసారి చరిత్రను తిరిగేయాలని అభివృద్ధి ఎవరు చేశారో నంద్యాల ఇంత అభివృద్ధి ఎలా చెందిందో ఒక్కసారి తెలుసుకోవాలన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని మీరు చెప్పే కాకమ్మ కబుర్లకు ఎవరు నమ్మే ప్రసక్తే లేదన్నారు. కాబట్టి ప్రజలందరూ గమనించి మే 13న జరిగే ఎన్నికలలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు.



# ప్రజలకు మంచిచేయడానికి భరోసా కల్పించడం

**-నాగిని రవి సింగారెడ్డి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 10:
ఎన్నికలంటే కేవలం ఓట్ల కోసం అధికారం కోసం మాత్రమే కాదని ఎన్నికలంటే రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఒక గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక ఘట్టం అని, నంద్యాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి పేర్కొన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ఫరూక్ నగర్ నందు కౌన్సిలర్ కలాం బాష ఆధ్వర్యంలో నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వార్డు వైసిపి నాయకులు నాగిని రవి సింగారెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఐదు సంవత్సరాలకు ఎన్నికల పండుగ వస్తుందని, అయితే ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కేవలం ఓట్లను మాత్రమే వేయమని కోరడం పరిపాటిగా మారిందని, ఎన్నికలు అంటే కేవలం ఓట్లు వేయమని ప్రజలను కోరడం మాత్రమే కాదని, తాము ప్రజలకు చేయనున్న సంక్షేమం, అభివృద్ధి గురించి భరోసా కల్పించడం అన్నారు.
రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. టిడిపి ప్రభుత్వానికి 14 సంవత్సరాలు ప్రజలు అధికారాన్ని కట్టబెడితే రాష్ట్రాన్ని కుల,మత, ప్రాంతీయ భేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి కోసం మాత్రమే ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని విమర్శించారు. అయితే కేవలం ఒకసారి అధికారాన్ని వైసీపీ ప్రభుత్వానికి ఇచ్చిన రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు మంచి చేశారని ధైర్యంగా, గర్వంగా చెబుతున్నామన్నారు. మరోసారి మంచి చేసిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని, ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.
కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు జరీనా,ఇలియాజ్, అక్తర్, ఇమామ్, మస్తాన్ బాబా,సనావుల్లా, జుబేర్, మాలి, ఖాన్ సాబ్, రఫీ, జగన్,నూరా, తాలూ హుస్సేన్, ముత్తు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# చలమ రేంజిలో చిరుత పులులు ఎలుగు బంటిల సంచారం

**-సాయంత్రం 6 నుంచి ఉదయం 6 వరకు ప్రయాణం వాయిదా వేసుకోండి ... రేంజ్ అధికారి ఈశ్వరయ్య.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 10:చలమ రేంజి లో ఉన్న నంద్యాల, గిద్దలూరు ప్రధాన రహదారిలో ఉన్న అభ యారణ్యంలో సాయంత్రం 6 నుంచి ఉదయం 6 వరకు ప్రయాణం వాయిదా వేసుకో వాలని చలమరేంజ్ అధికారి ఈశ్వరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నాగర్జున శ్రీశైలం రిజర్వ్ ఫారెస్ట్ లో పెద్ద పులుల అభయరన్యం నంద్యాల గిద్దలూరు రహదారిలో అంకిరెడ్డి చెరువు నుండి ప్రకాశం జిల్లా సరిహద్దు వరకు చలమ రేంజ్ పరిధిలో చిరుతపు లులు మరియు ఎలుగుబంటి ల సంచారం ఎక్కువగా ఉందన్నారు. ఎక్కువగా ద్విచక్ర వాహన దారులపై చిరుత పులులు, ఎలుగుబంటి లు దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. కావున ఈ రహదారిలో ప్రయాణం చేసే వాహనదారులు సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సిందిగా కోరారు.

# ప్రశాంత పోలింగ్ కు పటిష్ట చర్యలు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 10:
సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అత్యంత పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పేర్కొన్నారు.
శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో సాధారణ ఎన్నికలు - 2024 సంబంధించి పోలింగ్ కు ముందు చివరి 72 గంటల ప్రోటోకాల్, తదితర అంశాలపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ పోలింగ్ కు ముందు చివరి 72 గంటలు అత్యంత కీలకమైందని... ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న మూడురోజులు అత్యంత కీలకమైనవని, రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతున్న నేపథ్యంలో అదనపు బ్యాలెట్ యూనిట్లు తెప్పించి కమిషన్ నిర్వహించి అన్ని నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచామన్నారు. ఈనెల 12వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 13వ తేదీన ఎన్నికల పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంకాలం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. 1350 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 335 లొకేషన్ల లోని 403 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్లందరికీ సచివాలయ సిబ్బంది ద్వారా స్లిప్పులు పంపిణీ చేయిస్తున్నామన్నారు. ఈవీఎంలను తరలించే వాహనాలను జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా షామియాలు వేయడం తోపాటు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి లొకేషన్ లో వికలాంగుల సౌకర్యార్థం వీల్ ఛైర్స్ ఏర్పాటు చేసామన్నారు. ఎక్సైజ్ కి సంబంధించి డ్రై డే ఇప్పటికే ప్రకటించామని, పోలింగ్ కు 48 గంటలు డ్రై డే ఉంటుందన్నారు.
జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు మీడియా కూడా సహకరించాలన్నారు. సరిహద్దుల్లోని 8 అంతర్గత చెక్పోస్టుల ద్వారా అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని నియోజకవర్గంలోని నియోజకవర్గ ఓటర్ తప్ప ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉంటే బయటికి పంపించే ప్రక్రియ మొదలవుతుందన్నారు. అలాగే మ్యారేజ్ ఫంక్షన్ హాల్, కమ్యూనిటీ హాల్, ల్యాడ్జియంగ్ లాంటి వాటిని కూడా ట్యాప్ చేయడం జరిగిందని, ఎవరు వస్తున్నారు? ఏం చేస్తున్నారు? ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు? తదితరాలన్నింటిని పరిశీలిస్తున్నామన్నారు. ఎక్కడైనా నగదు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందన్నారు. జిల్లాలో చాలా పగడ్బందీగా ఎన్నికల నిర్వహణ చేయడం జరుగుతోందన్నారు. రాత్రిపూట తనిఖీలను పెంచామని, ర్యాండమ్ గా తనిఖీలు జరుగుతుంటాయన్నారు. పోలింగ్ కేంద్రానికి రెండు వందల మీటర్ల దూరం బయటనే రాజకీయ పార్టీలు ఎలక్షన్ బూత్ పెట్టుకోవాలనుకుంటే పెట్టుకోవచ్చన్నారు. ఎన్నికల సంబంధిత అధికారులు తప్ప పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల ఎవరూ ప్రవేశించడానికి వీలులేదన్నారు. ఇతరలెవరైనా లోపలికి ప్రవేశిస్తే ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల కోసం 4 కంపెనీల పోలీసు బలగాలు కూడా రావడం జరిగిందన్నారు. కేంద్ర బలగాలు కూడ రానున్నాయని స్ట్రాంగ్ రూము, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. ఓటర్లను ఒక పార్టీకి చెందిన సపోర్టర్లు వారి ప్రాంతం వాహనాలు తీసుకురావడానికి వీలులేదని, అలాచేస్తే సంబంధిత వాహనాలు సీజ్ చేస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో క్యూ,ఆర్ టీమ్ లు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

# వైసీపీనీ నమ్మి మరోసారి మోసపోవద్దు

**-నంద్యాలలో ఉన్న అన్ని వర్గాల వారిని ఆదుకుంటాం.**

**-ప్రజాగళం సభలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 10:
నంద్యాల టౌన్ పెద్ద చర్చి ఏరియా , జ్ఞానాపురం , జయపురి , బార్మశాల , ఎంఎస్ నగర్ , మూల సగరం , గాంధీనగర్ , గట్టాల్ నగర్ , బొమ్మల సత్రం ఏరియాలలో మాజీ కౌన్సిలర్లు మీడియం కొండారెడ్డి , మిద్దె చిన్న ఉసేని , కృపాకర్ , కోదండ , దీపక్ రెడ్డి , కామినేని నరసింహులు , అమానుల్లా , విశ్వం , దానం , పెయింటర్ భాష , మౌలాలి , పోలిరెడ్డి , సుబ్బారెడ్డి , ప్రసాద్ , రమణ , శ్రీనివాస్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో గత 20 సంవత్సరాలుగా శిల్ప కుటుంబం రాజ్యమేలుతుందని వారు ఈ 20 ఏళ్లలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు . నేను మంత్రిగా ఉన్నప్పుడు నా హయాంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయడం , నంద్యాల టౌన్ హాల్ నిర్మాణం , పార్కుల నిర్మాణం , పోలీస్ స్టేషన్లో ఏర్పాటు , ఎన్టీఆర్ కాంప్లెక్స్ ఏర్పాటు , సాయి బాబా గుడి ఏర్పాటు , నంద్యాలలోనే మసీదులు చర్చిలు, గుడిలు, నిర్మాణం మరియు వాటి మరమ్మత్తులకు నిధులు కేటాయించడం , రోడ్లు ఏర్పాటు చేయడం , కాలువలు ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఈ 20 ఏళ్లలో ప్రజలకు శిల్పా కుటుంబం ఏం చేశారో తెలియజేయాలన్నారు . అభివృద్ధి అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటే అభివృద్ధి అని మరోసారి గుర్తు చేశామని నంద్యాల రోడ్డు వైన్డింగ్ చేసింది తెలుగుదేశం హయాంలోనే అని గుర్తు చేశారు. కాబట్టి ప్రజలందరూ గమనించి అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ కాబట్టి మాకు ఒకసారి అవకాశం ఇవ్వాలని ప్రజల్ని కోరారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి వేయించి భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజల్ని కోరారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.